ఆంధ్రభూమి

# బెలారూస్‌లో ఎంబీబీఎస్ అడ్మిషన్లపై నేడు అవగాహన

తిరుపతి, జూన్ 19: యూరప్‌లోని బెలారూస్ దేశంలో ఎంబీబీఎస్ అడ్మిష న్లపై బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మినర్వా గ్రాండ్ హోటల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తు న్నట్లు మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వి.ఆర్.రామ్, డైరెక్టర్ లావణ్య తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా తమ సంస్థ ప్రతి మధ్య తరగతి కుటుంబంలో ఒక డాక్టర్ కావాలనే లక్ష్యంతో విదేశాల్లో వైద్య విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. వందలాది మంది విద్యార్థుల డాక్టర్ కావాలనే ఆశయానికి వారధిగా నిలబడిందన్నారు. ఈ నేపథ్యంలో యూరప్‌లోని బెలారూస్ దేశంలో ప్రఖ్యాత గవర్నమెంట్ యూనివర్శిటీ అయిన గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ వైస్ డీన్ రిహార్ పాల్ట్‌సొ విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖీ మాట్లాడతారని తెలిపారు. ఈ సద స్సులో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ విలేఖ రుల సమావేశంలో ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రియ, విద్యార్థుల తల్లిదండ్రులు కిరణ్, గోపి, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

**Page No:- 2, Date: 20/06/2018, Wednesday, Chittoor Edition**